RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 శనివారం 24 మే 2025

## కాంగ్రెస్ వదిలిన బాణం ..



మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ప్రజలను బీజేపీ జైలుకు పంపదన్నారు. చట్టం మాత్రమే పంపుతుందని చెప్పారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు.



## రికార్డు స్థాయిలో శ్రీవారు భక్తులకు దర్శనం

మన సాక్షి గొంతుక డెస్క్ ఏడాది వేసవిలో రద్దీ క్రమేణా పెరుగుతోంది. తిరుమలలో గత వారం రోజులుగా భక్తుల తాకిడి పెరిగింది. సాధారణంగా గురువారం ఉదయం తిరుప్పావడ సేవ, సాయంత్రం పూలంగి సేవ ఉన్న కారణంగా భక్తులకు దర్శన సాధారణంగా రెండు మూడు గంటలు పైగా తగ్గుతుంది. కాగా, ప్రతీ గురువారం సాధారణంగా కేవలం 62 నుండి 63 వేల మంది భక్తులు మాత్రమే శ్రీవారిని దర్శించుకుంటారు. అయితే నిన్న (గురువారం) అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి నేతృత్వంలో, తిరుమలలోని అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ, దాదాపు పదివేల మందికి పైగా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. దీంతో, తొలిసారి గురువారం నాడు 72,579 మంది శ్రీవారిని దర్శించుకున్నారు.ఇంత పెద్ద మొత్తంలో భక్తులకు దర్శనం దక్కటం పైన అదనపు ఈవో విశేష కృషి చేసిన అన్ని విభాగాల సిబ్బందిని అభినందించారు.

## తెలంగాణ బీసీ గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ బీసీ గురుకుల స్కూళ్లలో 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు ఎంజేపీటీబీసీఆబ్ల్యూఆర్ఈఐఎస్ మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలను పొందవచ్చు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 20వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్ష ద్వారా 2025-26 విద్యా సంవత్సరానికి 6, 7, 8, 9 తరగతుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. విద్యార్థులు తమ ఫలితాలు చెక్ చేసుకోవడానికి డైరెక్ట్ లింక్ ఇదే.


## డీకే అరుణకు కేంద్రం కీలక బాధ్యతలు





మన సాక్షి గొంతుక డెస్క్ బీజేపీ ఎంపీ డీకే అరుణకు కేంద్రం కీలక బాధ్యతలు అప్పగించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టెటివ్ కమిటీ తెలంగాణ ఛైర్ పర్సన్‌గా డీకే అరుణని నియమించారు.పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఈ పదవి ద్వారా డీకే అరుణ తెలంగాణలో ఏ గోడౌన్‌లోనైనా తనిఖీలు చేయొచ్చు ఆహార ధాన్యాల నాణ్యత పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవచ్చు ఈ అవకాశం కల్పించినందుకు ప్రధాని మోదీకి లోక్‌సభ సభ్యురాలు డీకే అరుణ కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం నా లక్ష్యమని పేర్కొన్నారు. ఈ బాధ్యత ద్వారా తెలంగాణలో ఆహార భద్రతను బలోపేతం చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తాను, అని ఆమె పేర్కొన్నారు. కాగా డీకే అరుణ స్వస్థలమైన గద్వాల పట్టణంలో ఈ నియామకం సందర్భంగా ఆమె అభిమానులు, బీజేపీ కార్యకర్తలు కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## 'కేంద్రంతో కలిసి పనిచేస్తా.. అభివృద్ధే నా లక్ష్యం'



మన సాక్షి గొంతుక డెస్క్ మెదక్ అంటే ఇందిరమ్మ, ఇందిరమ్మ అంటే మెదక్ అని పేర్కొన్నారు. నారాయణ్‌ఖేడ్ అభివృద్ధికి ప్రత్యేక సమీక్ష నిర్వహించి కావాల్సిన నిధులు కేటాయిస్తామని చెప్పారు. "పటాన్‌చెరు ప్రాంతం ఒక మినీ ఇండియా. ఈ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రధానిగా ఉన్న సమయంలోనే అభివృద్ధి జరిగింది.సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చీరాగానే రైతులకు రుణమాఫీ చేశాం. దాంతో పాటుగా రైతు భరోసా అమలు చేశాం. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం.మహిళా సాధికారతను ప్రోత్సహిస్తున్నాం. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం కేంద్రంతో కలిసి పనిచేయడానికి నేను రెడీ. ఎవరు ఏమనుకున్నా? ఎన్ని కూతలు కూసినా పట్టించుకోను. పంచదార పరిశ్రమ కోసం సహకారం సంఘం ఏర్పాటు చేసుకుంటే.. నిమ్జ్‌లో 100 ఎకరాలు భూమి కేటాయించి. నిధులు కూడా ఇస్తాం" అని చెప్పారు.

## మైక్రోసాఫ్ట్, గూగుల్‌లో వేలాది ఉద్యోగుల తొలగింపు




మన సాక్షి గొంతుక డెస్క్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగ కోతలు తీవ్రమవుతూ, భవిష్యత్‌పై అనేక అనిశ్చితులను కలిగిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక వాతావరణం, మార్కెట్‌లో మారుతున్న వ్యూహాలు, అంతకు మించి కృత్రిమ మేధ పెరుగుతున్న ప్రాముఖ్యత ఇవన్నీ కలసి టెక్ ఉద్యోగుల జీవన మార్గాన్ని అనేక విధాలుగా ప్రభావితం చేస్తున్నాయి.ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు 130కి పైగా టెక్ కంపెనీలు కలిసి 61,000 మంది ఉద్యోగులను తొలగించాయని గణాంకాలు చెబుతున్నాయి.

## కొత్త రేషన్ కార్డుదారులకు గుడ్‌న్యూస్

మన సాక్షి గొంతుక డెస్క్ అర్హులైన లబ్ధిదారుల వివరాలు ఈ నెల 25వ తేదీ నుంచి మొబైల్ ఫోన్ లకు మెసేజ్ లు వస్తాయని పౌరసరఫరాల శాఖ పేర్కొంది. వచ్చే నెల నుంచి వారికి సన్న బియ్యం పంపిణీ చేపట్టనుంది.కొత్తగా మంజూరైనవారికి మే 25 నుంచి మొబైల్ లకు మెసేజ్ లు వస్తాయని పౌర సరఫరాల శాఖ పేర్కొంది. కొత్త రేషన్ కార్డుదారులకు వచ్చే నెల సన్నబియ్యం పంపిణీ ఉంటుందని స్పష్టం చేసింది. గ్రామ సభల ద్వారా ఎంపికైన వారికి కొత్త కార్డులు మంజూరు చేసినట్లు వివరించింది. కొత్త రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో 3 కోట్ల మంది రేషన్ లబ్దిదారులుగా ఉన్నారు. వీరికి నెలకు 1.89 లక్షల టన్నుల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమని ప్రభుత్వం అభిప్రాయపడింది.



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఓ శ్రామిక జీవి..!

మన సాక్షి గొంతుక మే 23

ప్రకృతి వైపరీత్యమై కాటేసినా...
రుధిరాన్ని చెమటధారలుగా మార్చి
అద్దైర్య పడని నడకలతో
బీడుబడిన భూముల్లో
పచ్చని పైరులను పండించిన ఓ కృషీవల
నీకు వందనాలు ఓ శ్రామిక జీవి..!

అర్ధరాత్రి అపరాత్రి అనక
రోగమొచ్చినా నొప్పులొచ్చినా...
చట్టమొచ్చినా పక్కమొచ్చినా...
పచ్చని పైరు గొంతెండిన ప్రతిసారి గొంతు తడుపతూ
కోత కోసే సమయానికి అనుకోని అతిధిలా వడగళ్ల. వాన వచ్చి చేతికి వచ్చిన పంటను మింగేసి నప్పుడు కన్నీళ్ళను కను రెప్పల మాటున దాచుకొని
నివ్వురు గప్పిన నిప్పులా ఉన్న నీకు వందనాలు
ఓ శ్రామిక జీవి..!

ఆరుగాలం కష్టించి
పంటను కంటికి రెప్పలా కాపాడుకొని
పంటనంతా విపణికి తరలిస్తే
అధికారుల నిర్లక్ష్యంతో
లారీల కొరత,గన్నీ సంచుల కొరత వల్ల ధాన్యం కాంట అటకెక్కి కూర్చొగా...

విశాదమంతా గుండెలో ఒంపుకుని
కన్నీళ్ళను కను రెప్పల మాటున దాచుకొని
నివ్వురు గప్పిన నిప్పులా ఉన్న నీకు వందనాలు
ఓ శ్రామిక జీవి..!

పొలాల నడుమ
పురుగుబూషిల నడుమ
కాలం గడిపేస్తూ కష్టపడి తాను పస్తులు వుంటు
,మనకు అన్నం ముద్ద నోట్లోకి అందిస్తున్న
నీకు వందనాలు ఓ శ్రామిక జీవి..!

ప్రకృతి వైపరీత్యమై కాటేసినా
మట్టినే నమ్ముకుని...
తొలకరి జల్లుకై ఎదురుచూసే
ధైర్యానికి నీకు వందనాలు ఓ శ్రామిక జీవి..!

రైతే రాజుగా, రాజసంగా నిలవాలి
అలాంటి పరిస్థితులు మన కళ్ళముందే కదలాడాలి
అని కోరుకుంటు...శ్రీమతి మంజుల పత్తిపాటి.

రచన: శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్.
యాదాద్రి భువనగిరి జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.
చరవాణి 9347042218.




## తెలంగాణ రాజకీయాల్లో కవిత మరో షర్మిల...

కవితతో కేసీఆర్ కి లేఖ రాయించింది రేవంత్ రెడ్డి ఏనా.. ఎంపీ రఘునందన్ రావు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 23 హైదరాబాద్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవితతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాయించారేమోనని బిజెపి ఎంపీ రఘునందన్ రావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో కవిత మరో షర్మిల కాబోతుందని ఆయన అన్నారు. ఇది కుటుంబ పంచాయతీనా లేక వారసత్వ పంచాయితీనా తన వారసుడు కేటీఆర్ యే అని ప్లీనరీలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు చెప్పకనే చెప్పారని ఆయన అన్నారు. ఈ విషయం తెలంగాణ ప్రజలందరూ విన్నారని దానివల్ల కవిత కాంగ్రెస్ కు దగ్గరయ్యారేమో అని బిజెపి విషయంలో కవిత మాట్లాడినవన్ని వాస్తవాలే తెలంగాణలో మా పార్టీ బలపడుతుంది ఇది జగమెరిగిన సత్యం అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రోజురోజుకు ప్రజాదరణ కోల్పోవడం కవిత ఆ విషయాన్ని గ్రహించి కాంగ్రెస్ పార్టీ దగ్గరవుతుందని ఆమె మాటలు చూస్తే అర్థమవుతుంది అని ఆయన అన్నారు. దీనిని బట్టి బిఆర్ఎస్ లో చీలికలు అతి త్వరలో రానున్నాయని ఎంపీ రఘునందన్ రావు అన్నారు

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల 90 వేల విరాళం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ చేవెళ్ల:చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయం ధ్వజస్తంభం కోసం హైదరాబాద్ మణికొండ కు చెందిన మోరంపూడి శ్రీధర్, పద్మజ దంపతులు ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారంగా రూ.2 లక్షల 90 వేలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. అనంతరం దాతలకు సత్తయ్య గౌడ్ ఆలయ కమిటీ తరపున శాలువాతో సత్కరించారు. దాత మోరంపూడి శ్రీధర్ మాట్లాడుతూ గ్రామంలో హనుమాన్ దేవాలయం నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మనం చేపట్టే ప్రతి పనిలో హనుమాన్ నామం స్మరిస్తే ఆ పని తక్షణమే నెరవేరుతుందని అన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి భక్తులు ఎవరైనా హనుమాన్ దేవాలయానికి వెళితే ఆ శక్తి ప్రభావం మనపై ఎంతగానో ఉంటుంది. దేశభక్తితో పాటు దైవ చింతన ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. ఈ హనుమాన్ దేవాలయానికి నా వంతు సహకారాన్ని అందించినందుకు నాకు ఎంతగానో సంతోషంగా ఉందని మోరంపూడి శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూష సత్తయ్యగౌడ్, రాములు గౌడ్, చంద్రయ్యగౌడ్, గొంగుపల్లి వెంకటయ్య, కావలి నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి(సాగర్ ) మండలం, సుంకిశాల తండా కి చెందిన పాండకత్తి వెంకన్న-సైదమ్మ కుమారులు శివసాయి,సిద్ధార్ధలా నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరయినా కొంపల్లి మాజీ ఎంపీపీ యడవెల్లి దిలీప్ రెడ్డి,ఏమ్మెల్యే జయవీర్ సోషల్ మీడియా టీమ్ పోలె మధుసూదన్, కాంగ్రెస్ నాయకులు గార్లపాటి గోవర్ధన్



## వివాహ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే కుందూరు జైవిర్ రెడ్డి సోషల్ మీడియా టీమ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం


అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ శ్రీ చైతన్య ఫంక్షన్ హాల్ లో అనుముల గ్రామం 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డీలర్ సైదులు మేనల్లుడు పర్శపాక రాము %ఌ% వెన్నెల వివాహ వేడుకకు హాజరైనఏమ్మెల్యే కుందూరు జయవీర్ సోషల్ మీడియా టీమ్ పోలె మధుసూదన్,గార్లపాటి గోవర్ధన్, పెరుమాళ్ళ సైదులు, తక్కేళ్లపల్లి సైదయ్య (బొర్రీ) తదితరులు పాల్గొన్నారు.



## మహిళా హెూంగార్డు ని సన్మానించిన ఎమ్మెల్యే సత్యం

మన సాక్షి గొంతుక/మల్యాల హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి విచ్చేసిన చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన వృద్ధ భక్తురాలు బండారి శంకరమ్మ అస్వస్థతకు గురికాగా వెంటనే స్పందించిన లేడీ హెూంగార్డు కేసరి స్వరూప తన భుజాలపై మోసుకెళ్ళి 108 లో జగిత్యాల ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించిన విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆమెను శాలువాతో సత్కరించి ప్రోత్సాహకంగా నగదు అందించారు.

## మళ్లీ కరోనా జాడలు తెలంగాణలో తొలి కేసు నమోదు...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 23 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కరోనా కదలికలు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ కూకట్ పల్లి లోని ఒక వైద్యునికి కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయింది.దీంతో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు జంట నగరాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్త అవసరమని అనవసరంగా బయటకు వెళ్లకూడదని సూచించారు. మాస్కు ధరించడం భౌతిక దూరం పాటించడం కీలకమని హెచ్చరించారు. కరోనా మళ్ళీ వ్యాప్తి చెందకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు.

## దేశవ్యాప్త కులగణన చేయకుండా ఎందుకు మాట తప్పుతున్నారు.

బిజెపికి బీసీ నేత ధనుంజయ నాయుడు సూటి ప్రశ్న..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 23 హైదరాబాద్ దేశవ్యాప్త కులగణన చేయకుండా గత 11 సంవత్సరాలుగా ఎందుకు తప్పించుకు తిరుగుతున్నారని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు సూటిగా ప్రశ్నించారు.శుక్రవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ఎల్లబోయిన సింహాద్రి ఊదర వెంకన్నలతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... దేశంలోని ప్రతి ఒక్క కులానికి న్యాయం చేయాలంటే వారి జనాభా గణాంకాలు సేకరించాల్సిన అవసరం ఉందని, సుపరిపాలన అందించాలంటే ఈ ప్రక్రియను వాయిదా వేయరాదని ఇటీవల కాలంలో కూడా పార్లమెంటు సాక్షిగా కుల గణన చేపడతామని ప్రకటించారని కానీ ఎప్పటి నుంచి ప్రారంభిస్తారు అన్న విషయాన్ని మాత్రం గోప్యంగా ఎందుకు ఉంచుతున్నారని ఆయన ప్రశ్నించారు దేశవ్యాపితంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుంచి వివిధ బీసీ సంఘాలన నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక కేవలం పత్రికా ప్రకటన మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని అర్థం అవుతున్నదని, కానీ ఈసారి కూడా కులగణన చేయకపోతే బిజెపి దాని మిత్రపక్షాలు తగిన మూల్యం చెల్లించుకో వలసి వస్తుందని ఆయన హెచ్చరించారు జనగణన డేటాఆధారంగా పాలన రూపొందిస్తే వెనుకబడిన కులాలకు మేలు జరిగే విధంగా పథకాలు రూపొందించవచ్చని కేంద్ర ప్రభుత్వం బహుజనుల డిమాండ్లను విస్మరించరాదని దాదాపు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో 80 శాతం మంది పైగా బహుజనులు ఉన్నారని వారి అభివృద్దే దేశ అభివృద్ధి గా భావించాలని ప్రజల హక్కులను పరిరక్షించడం వారికి ప్రాముఖ్య ఇవ్వడం కుల గణనతోనే సాధ్యమని కుల గణన చేయకుంటే సుపరిపాలన అందించలేరని అందువల్ల కుల గణన ప్రక్రియ ఎప్పటినుంచి ప్రారంభిస్తారో కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటించి అట్టి ప్రక్రియను అమలు చేయాలని ఆయన కోరారు

## బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన గిరిప్రసాద్..

మర్యాదపూర్వకంగా కలిసిన బాలనగర్ ట్రాఫిక్ సిఐ సురేష్ కుమార్...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 23 హైదరాబాద్ బాలానగర్ ట్రాఫిక్ ఏసిపి గా గిరిప్రసాద్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇందులో భాగంగా బాలనగర్ ట్రాఫిక్ సిఐ సురేష్ కుమార్ ఏసీపీ గిరిప్రసాదను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. గతంలో ఇంటెలిజెన్స్ విభాగంలో డిఎస్పీగా విధులు నిర్వహించిన గిరిప్రసాద్ బదిలీపైన బాలనగర్ ట్రాఫిక్ ఏసీపి గా నియమితులయ్యారు.

## బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించిన కార్పొరేటర్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 23 హైదరాబాద్ కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ ఏసిపిగా నూతన బాధ్యతలు స్వీకరించిన పి నరేష్ రెడ్డిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ కాజా సీనియర్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి పంజరం చందర్ మహేందర్ రెడ్డి తదితరులు ఏసీపీని కలిసిన వారిలో ఉన్నారు.

## నవ వధువుకు పుస్తె మట్టెలు అందించిన రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ చేవెళ్లచేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన అమృత యాదయ్యల కుమార్తె సోనీ వివాహం సందర్భంగా శు క్రవారం మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో నవ వధువుకు పుస్తె, మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు తన వంతుగా సహకారం అందిస్తున్నానని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 20 మంది వివాహాలకు పుస్తె మెట్టెలు అందించినట్లు తెలియజేశారు. పేదరికం నుండి నేను నేర్చుకున్న ప్రతిపాఠం నాలో మానవత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. మనం ఎంత సంపాదిస్తే ఏముంది మన అనుకున్నవాళ్ళకి సాయం చేయలేనప్పుడు ఆ సంపాదన వ్యర్థం. మన మంచితనమే మనల్ని రక్షిస్తుందన్నారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ దాతృత్వం గొప్పదని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 24 మే 2025

# త్రివర్ణరంగుల్లో మెరిసిన నగర వీధులు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 23 హైదరాబాద్ ఆపరేషన్ సిందూరు విజయం నైపద్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచ కోత కోసిన భారత సైన్యానికి త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా అభినందనలు తెలపడానికి మన భారత వీర జవానులకు మద్దతుగా తిరంగా జెండా ను పట్టుకొని భారత్ మాతాకు జయం జయం అని వందేమాతర నాదం చేస్తూ తిరంగా ర్యాలీలో పాల్గొనడం జరిగింది మన దేశానికి అంకితమైన భారత సైనికుల వీరత్వాన్ని స్మరించుకుంటూ, ఆ పరేషన్ సిందూర్ విజయానికి మద్దతుగా అచ్చంపేట పట్టణంలో జరిగిన 'తిరంగా యాత్ర' ,దేశభక్తి భావాలతో అచ్చంపేట పట్టణం త్రివర్ణ రంగులో మెరిసిపోయింది రిటేడ్ ఆర్మీ జవాన్లకు సన్మానం చేయడం




జరిగింది ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్లు, టీచర్లు, మహిళా సంఘాలు హమాలీ సంఘాలు కోలాట బృందం న్యాయవాదులు, వైద్యులు, ఇంజినీర్లు, ఇతర ప్రొఫెషనల్స్, మరియు వేలాది ప్రజలు తమ ఉత్సాహంతో, దేశభక్తితో ఈ యాత్రను విజయవంతం చేయడం జరిగింది.జై హింద్", "వందే మాతరం" అంటూ నినాదాలతో మారుమోగిన ఈ యాత్ర, ప్రతి ఒక్కరి హృదయాన్ని దేశభక్తి తో నింపింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మాజీ మంత్రివర్యులు మాజీ ఎంపీ పోతుగంటి రాములు భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్ రైల్వే బోర్డు నెంబర్ ధర్మనాయక్ పార్లమెంటు కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ మండికారి బాలాజీ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ముక్తాల రేనయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జానకమ్మ జిల్లా కార్యదర్శి శీను నాయక్ సైదులు యాదవ్ పెద్ద యాదవ్ చందులాల్ చౌహాన్ మైనార్టీ అధ్యక్షులు సిద్దిక్ పాషా పత్య నాయక్ ఆంజనేయులు మండలాల అధ్యక్షులు గందు శ్రీనివాస్ గౌడ్ ఆనంద్ రెడ్డి కృష్ణ బొడ్డుపల్లి శ్రీనివాస్ నీలం రవి నవీన్ బాలస్వామి జ్యోతి మహేష్ యాదవ్ రంగనేని రవి శివచంద్ర రాము యాదవ్ అనిల్ అఖిల్ రెడ్డి గారు కార్తీక్ రెడ్డి శంకర్ గౌడ్ దేవేందర్ రెడ్డి తదితరులు ముఖ్యమైన నాయకులు

# గుణాత్మక నాణ్యమైన విద్య అందించాలి

మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట:మండలం లోని వెల్దండ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును ( వేసవి శిబిరాన్ని) రాష్ట్ర విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ జి.ఉషారాణి ,జనగాం జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న , వయోజన విద్య సమన్వయ కర్త విజయ్ కుమార్,మండల విద్యాశాఖ అధికారి యం.ఐలయ్య మరియు సమ్మర్ క్యాంపు ఇన్చార్జ్ అంజిరెడ్డి శు క్రవారం రోజు సందర్శించారు..ప్రతి




విద్యార్థి వేసవి శిబిరాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు పేర్కొన్నారు.నర్మెట్ట మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో జరుగుతున్న 5 రోజుల టీచర్ల శిక్షణ కార్యక్రమాలను అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న మండల విద్యాశాఖ అధికారి ఐలయ్య పర్యవేక్షించారు.ప్రతి టీచర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం పెంచాలని అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి పేర్కొన్నారు..జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు పట్టుకొమ్మలాంటి వారని వారిపైనే ప్రభుత్వ పాఠశాలలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా 2025-26 విద్యా సంవత్సర ప్రభుత్వ నూతన పాఠ్య పుస్తకాలను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకి అందించారు.ఈ విద్యా సంవత్సరం కి సంబంధించిన స్కూల్ యూనిఫామ్స్ ను కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం హర్షనీయం..

## బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి..


మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం



పట్ల బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత శాఖ మంత్రులకు ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. సర్పంచుల పదవీకాలం మూడు సంవత్సరాల ముందు నుండి బిల్స్ రాక చాలా ఇబ్బంది పడ్డారని గత ప్రభుత్వంలో స్థానిక సంస్థలకు గౌరవం లేకుండా ఇష్టానుసారంగా ఎప్పుడు చూసినా ఎస్టిఓ ఫ్రీజింగ్ మాత్రమే ఉండేదని చాలా ఇబ్బంది పడ్డ సర్పంచులకు ఈ ప్రభుత్వం ఊరటనిస్తూ 153 కోట్ల రూపాయలను విడుదల చేసిందని దాదాపు పదివేల పెండింగ్ బిల్లులను క్లియర్ చేసినట్లు తెలిపారు. గ్రామ స్వరాజ్యం బలపడే విధంగా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి ఎంతో ఊరటను ఇచ్చారని ఈ సందర్భంగా కొనియాడారు. గత ప్రభుత్వంలో సర్పంచుల పదవీ కాలానికి మూడు సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులకు గురిచేసారనికొంతమంది సర్పంచులు ఆత్మహత్యలకు కారణమయ్యారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎన్నో సందర్భాల్లో మాజీ సర్పంచులు తమ గోడు ఆవేదన నిత్యం వెల్లబోసుకునే వారని కాంగ్రెస్ ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకొని నిధులు విడుదల చేసిందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి(డిసిసి అధ్యక్షులు జనగాం) కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు..

# నైపుణ్యాలను వెలికి తీసి పెంపొందించుకోవాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:రాణి అహల్య బాయ్ హోల్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా సూర్యాపేట రోడ్ లోని స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు కత్తుల లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంకు ముఖ్య అతిథులుగా బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సౌడ రమేష్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తమకు ఏ రంగంపై నైపుణ్యం ఉంటుందో అదే రంగంపై దృష్టి సాధించాలని అహల్యబాయి




హోల్కర్ వందల సంవత్సరాల క్రితమే మహిళలు సొంత కాళ్లపై నిలబడాలని వ్యవసాయం నేర్పించి ప్రోత్సహించారని వారిని ఆదర్శంగా యువత ముందుకు సాగాలని ఒక్కొక్క వ్యక్తిలో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని దాన్ని వెలికి తీసి అభివృద్ధి బాటలు వేసుకోవాలని ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టుకోవాలని ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సృజనాత్మకతను దేశభక్తిని పెంపొందించుకోవాలని దేశ అభివృద్ధి యువత చేతిలోనే ఉందని అదేవిధంగా హిందూ సంస్కృతి సాంప్రదాయాలను దేశ సంస్కృతిని కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్నల్ బిక్షపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్,తోకల ఉమారాణి,రాష్ట్ర నాయకులు మాలతి రెడ్డి,పట్టణ అధ్యక్షులు బొమ్మ కంటి అనిల్ నాయకులు పెద్దోజు జగదీష్,మైపాల్,చింతకింది సంతోష్,తోకల హరీష్ తదితరులు పాల్గొన్నారు

# దళిత రత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన దళిత రత్న అవార్డు గ్రహీత నిర్మల భాస్కర్ ను ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,వి.హెచ్.పి.ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.పట్టణంలోని స్థానిక విజయ ఫంక్షన్ హాల్ లో దళిత రత్న అవార్డు గ్రహీత అయిన నిర్మల భాస్కర్ గారిని ఎం ఎస్ పి మరియు ఎమ్మార్పీఎస్ మరియు విహెచ్పిఎస్ అనుబంధ సంఘాలు పూలమాలవేసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవింద నరేష్



మాదిగ,రాగల్ల ఉపేందర్ మాదిగ,సుంచు రాజు మాదిగ,సుద్దాల కుమారస్వామి మాదిగ,తాళ్ల పెల్లి కుమార్,బిరు నాగేష్ వర్ధన్,గద్దల కిషోర్ మాదిగ,పైసా రాజశేఖర్ మాదిగ,గడ్డం సోమరాజు తదితరులున్నారు.ఈ సందర్భంగా నిర్మల భాస్కర్ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఎంఆర్పిఎస్ ఉద్యమంలో పాల్గొని అహర్నిశలు పనిచేసిన నన్ను గుర్తించి ప్రభుత్వం వారు నాకందించిన దళిత రత్న అవార్డును బట్టి గౌరవప్రదంగా సన్మానించిన అన్ని సంఘాల వారి కి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# తొర్రూరు మున్సిపాలిటీ నీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా...

మన సాక్షి గొంతుక /తోరూర్ మే 23. తొర్రూర్ మున్సిపాలిటీకి కొత్త జెసిబి రెండు స్వచ్ఛ ఆటోస్ వాటర్ ట్యాంకర్ వాహనాలను కొనుగోలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఫిఫ్టీన్ ఫైనాన్స్ నిధులతో నూతన జెసిబిని రెండు స్వచ్ఛ ఆటోస్ ఒక వాటర్ ట్యాంకర్ స్పెషల్ ఆఫీసర్ మరియు అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో ఆమోదం పొందిన తర్వాతనే జెసిబి స్వచ్ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు తెలిపారు, అదేవిధంగా జంగిల్ కటింగ్ పైప్లైన్ల లీకేజీలు, డంపింగ్ యార్డ్




నిర్వహణకు కచ్చా డ్రైన్, మరియు నూతన పైపులైన్ నిర్వహణకు ఉపయోగపడుతుందని జెసిబి ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. వీటిని సిడిఎం ఏ అప్రూవల్ పొందిన హాకా నుండి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. త్వరలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు, ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మేనేజర్ కట్ట స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, సీనియర్ అసిస్టెంట్ రాజయ్య, పట్టాభి కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి తొర్రూరు రూరల్ మండల ఎన్నిక...

మన సాక్షి గొంతుక /తోరూర్ మే 23. తొర్రూరు బిజెపి పార్టీ రూరల్ నూతన కార్యవర్గాన్ని అసెంబ్లీ కన్వీనర్, తొర్రూరు రూరల్ మండలం కమిటీ సంరచన ఇంచార్జి పూసాల శ్రీమాన్ ప్రకటించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ



కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్, జిల్లా నాయకులు దేవరకొండ విష్ణు వర్ధన్ చారి గుండా సురేష్, మర్క సందీప్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తొర్రూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షునిగా గట్టు రాంబాబు ఉపాధ్యక్షులు గా దాసరి ఉమేష్,సిరిపాటి విశాల్ దాసరోజు సంతోష్ వేల్పుగొండ రవితేజ ప్రధాన కార్యదర్శులుగా: కొండా యాకన్న, గుగులోత్ భాస్కర్ నాయక్,కార్యదర్శులు గా: తాడిశెట్టి నవీన్, గొనె మహేష్, రంగు కుమార్, భూక్యా నరేందర్, కోశాధికారి మేడి సామంత్ తోపాటు మండల కార్యవర్గ సభ్యులుగా 34 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రాంబాబు మాట్లాడుతూ.. నా ఎన్నిక కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తానని అని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్రె వెంకటరెడ్డి


మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ%శీ% హాలియా పట్టణ పుర ప్రముఖులు మేలోజు శ్రీనివాసచారి - శోభారాణి దంపతుల ప్రథమ పుత్రుడు విజయ్ కుమార్ , హాలియా పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు



పగిడోజుసైదాచారి సోదరి వర్షిని లకు ఎస్సార్ గార్డెన్స్ సాగర్ రోడ్ హాలియా లో జరిగిన వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్రె వెంకటరెడ్డి, తాటి సత్యపాల్, వడ్డే సతీష్ రెడ్డి, మెరుగు రామలింగయ్య, నాగార్జున మధుసూదన్ చారి మరియు హాలియా మున్సిపాలిటీ పుర ప్రముఖులు వర్కల శేఖర్ రెడ్డి, మోహనా చారి, శ్రీనివాస్ చారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దవూర మండల బి ఆర్ ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పొట్టి వానీ తండా గ్రామ వాస్తవ్యులు రమావత్ సుక్య బుజ్జి కుమారుడు రమావత్ రాంబాబు రిసెప్షన్ వేడుకలలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ఎస్ ఎస్టీ



సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉపసర్పంచ్ దసురు నాయక్ డాక్టర్ బాలాజీ చంద్రశేఖర్ రాజు నాయక్ భాష నాయక్ నాగ నాయక్ సాగర్ నాయక్ వినోద్ నాయక్ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధితో ఇబ్బందులు పడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం గుంటుపల్లి గ్రామంలో పసునూరి నాగరాజు క్యాన్సర్ తో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులలో ఉండటం జరిగింది తమ వంతు సహాయంగా గ్రాంపాటి అధ్యక్షులురూపని కృష్ణయ్య మహమ్మద్ జానీ పాషా సిరిశాల యాదగిరి 5000 రూపాయలు అందించడం జరిగింది.